



## 1

జగతి దీపం వెలిగించింది. దీపం అట్టే కాంతివంతంగా లేకపోయినా చీకట్లోంచి కొంత విముక్తి నిచ్చి వెలుగు చూపిస్తూంది. ఆ చిన్న వెలుగులో జగతి వంటింట్లోంచి గదిలోకీ, గదిలోంచి వీధిగడపలోకీ తిరుగుతున్నాది పిల్లవాడ్ని నిద్రపుచ్చుతూ. ఆమె మనసు మనసులో లేదు.

గుబులుగా వుంది. భుజంమీద నిద్రపోయిన పాపను చాపమీద చదరపర్చి పడుకోబెట్టి కొంతతడవు జోకొట్టింది.

ఇంతట్లో ఈశ్వర్రావు గుమ్మంలో అడుగు పెట్టేడు. యిల్లంతా నిరాశావాయువుల్లో మునిగివున్నట్టుంది. గాలి వీచటం లేదు. వూపిరి బరువుగా వున్నట్టనిపించింది.

అలికిడికి జగతి ముఖం తిప్పింది. ఈశ్వర్రావు కనపడ్డాడు. లేచి ఎదురైంది. 'ఏఁవండీ ఒచ్చేరా!' ఆమె కంఠం దైన్యపూరితమైన అనురాగం స్పష్టంగా విన్పిస్తూంది ఆ మాటలో.

'అఁ - పాప పరుండిపోయాడూ' ఈశ్వర్రావు ఏదో యిదిగా వున్నాడు. అనాలని ఆమాట అన్నాడు. అంతే అతని మనసులో అంతులేని వూహాలు కాంతివేగంతో ప్రవహిస్తున్నాయి.

'నిద్రపోయేడు. కాళ్లు కడుక్కోండి' దగ్గరగా వచ్చి అంది జగతి.

'ఆకలిగా లేదు జగతీ' గత్యంతరంలేక పలికిన శబ్దాలవని తెలుసు జగతికి.

'అహఁ. పట్టెడు మెతుకులు తిని చల్లబడుదురుగాని లెండి.' నిజంగా పట్టెడు మెతుకులు. చల్లబడాలి. లేకుంటే తెల్లవారిన తర్వాత జీవనయాత్రకోసం తిరిగే బలం ఆరోగ్యం వుండొద్దా?

ఈశ్వర్రావు లాల్చీ విప్పి మేకుకు తగిలేసేడు.

జగతి దీపం గదికీ, వంటింటికీ మధ్యద్వారంవద్ద పెట్టింది. కంచంవేసి అన్నం పెట్టింది. అందులో రెండుపట్టెడ్ల అన్నమే వుంది. అది కంచంలో పడవేసింది. ఈశ్వర్రావు వచ్చేడు. అన్నం అంతా తన కంచంలో పెట్టేసినట్టు తనకు తెలుసు. ప్రక్కనున్న కంచం తీసి దగ్గరగా వేసి 'యిందులోనూ పెట్టు యిద్దరం తిందాం. నువ్వు మరోమారా' అన్నాడు.

జగతి అన్నం దేవింది. ఆవిడ చేతికి మెతుకులు విడిగా వస్తున్నాయి.

ఈశ్వర్రావు దీనవదనంలోంచి చవిలేని చిరునవ్వు జగతి అభిమాన హృదయపు ఛాయలు ప్రస్ఫుటించే నిరాశాదృక్కులతో కలిసింది.

తల వంచుకొని అచలన అయింది జగతి.

ఈశ్వర్రావు తన కంచంలో అన్నం సమభాగం చేసి జగతికంచంలో వుంచేడు. కుండలోని ధవళశీత జీవరసాయనం యింత వేసుకున్నారు. జగతి నంజు వేసింది. సతీపతులిద్దరూ భోంచేసేరు.

ఈశ్వర్రావు చెయ్యి కడుక్కొని గదిలోకి వచ్చి పచార్లుచేస్తున్నాడు. అతని మెదడు ఆలోచనలతో మహాసముద్ర గంభీ

---

పడేసి, మంచివి నాలుగూ తీసికొన్నాడండి. మన కలకత్తానోట్లు నాలుగూ మనకే అంటగట్టాడండీ(రాగాలు తీస్తూ) హారిభగవంతుడా' అవి వాడి కంలుగట్టబోతే యెగురొడ్డిచదరంగం ఆడినట్లు అవిగునకే తిరిగి అంటగట్టాలా? హారి నీదుంప తెగ నామాట విని, నిక్షేపంలాటి నాలుగూ...నీయెదాన్ని గొట్టాను అనవసరంగా. నీ సలహా మండిపోనూ? (ఇలా అనుకొంటూండగా ముందు చల్లగా నడచి తరువాత గబాగబాను యినస్పెక్టరు ఉడాయిస్తాడు) వాడి బుద్ధికాలా? తెలివి తగలడా,...అనవసరంగా వాడినమ్మి యేం ప్రయోజనం అనవసరంగా చేతులారా నేనేచేసుకొన్నాను యిదంతా. అనుభవించక తప్పుతుందీ!

(తెర) ★

రంగా వుంది. లెక్కలేనన్ని ఆశా నిరాశా తరంగాలు ఆ గంభీర జలధిలోంచి వుత్పన్నమయి చెలియలకట్టవద్దకు వచ్చి గట్టిగా బాది తిరోముఖమయి కడలిజలంతో కలిసిపోతున్నాయి. జగతి పక్క సరిదింది.

'రండి-పక్క వేసేను. పడుకోండి' పిల్చింది.

'ఆఁ' ఈశ్వర్రావు వక్కపొడి నములుతూ పక్కమీద కూర్చున్నాడు. రవంత జగతి నోటి కందించేడు. వక్క నమలింది జగతి.

'రేపు ఉగాది' ఒకేపెట్టున అంది.

'అవును. మన పాపకేనా కడుపు నిండుతుందా' బాధతో ప్రశ్నించేడు. జగతి కళ్లనిండా నీరు క్రమ్మింది. శిరసు భారంగా కిందకు వాలిపోయింది. ఆమె అతికష్టంతో దుఃఖభారాన్ని దిగమ్రింగి తలఎత్తింది.

'మీరు కష్టపడిపోతున్నారు. మేమిద్దరం మిమ్మల్ని పీల్చితింటున్నాము' సహజ కరుణాస్వరంతో అంది.

'ఇందుకు నీ తప్పేం వుంది? శక్తిలేని నేను నిన్ను పొందగోరటం పొరపాటు' తాపీగా ఒకొక్క పదమే అన్నాడు.

"ఛా! అదేం మాటలు - మీరు అలా అంటే నాకూ బాధగా వుంటుంది. తెంగవుతున్నాది. మనుష్యులు నౌఖరీ లేకుంటే చచ్చిపోతారా? నెల్లాళ్ళు రెణ్ణెల్లు దొరకదు. తర్వాత ఏ వుద్యోగమో దొరక్కపోతుందా కాస్త చదువుకున్న వారికి. అప్పుడు మన కష్టాలు గట్టెక్కవా"? జగతి ఎంతో ఆశగా కబుర్లాడి భర్తను శాంతపరుస్తోంది. కానీ ఈశ్వర్రావుకు ఆ మాటలవల్ల సముదాయింపు కాలేదు.

పిల్లవాడు మేల్కొన్నాడు. జగతి పాప పక్కకు వెళ్లింది.

ఈశ్వర్రావు దిగులుగా పక్కమీద ఒరిగిపోయేడు. ఆ నిశ్శబ్దనిశలో, చీకట్లు దట్టంగా ఆవరించిన ప్రపంచంలో, దుఃఖమయమయిన తన కుటుంబవలయంలో, ఎన్నెన్నో తీవ్రగతస్మృతుల్ని సింహావలోకనం చేస్తున్నాడు.

-తను ఉద్యోగిగా వున్నాడు. రెండు వుగాదులు గడిచేయి. నౌకిరీ దొరకగానే పెళ్లిసంబంధం చెప్పవచ్చేరు. అమాయకమైన జగతి ముఖపరిచయమైనా లేని తనతో జీవితాంతమూ గడపటానికి అంకితమై వచ్చింది. ఆమె తన యింటికివచ్చిన తొలి క్షణాలు అనిర్వచనీయమైన క్రొందళుకులీనుతూ నునుసిగ్గులతో, ఆకాంక్షలతో ప్రారంభమయి క్రమంగా రాగమయమైన మధురజీవనమయి విరిసి, పరిమళించి ఉన్నతోన్నతమైన ప్రేమశిఖరి నందుకుంది తమ దాంపత్యం. అయితే వసంతం అంతమయి గ్రీష్మము, శిశిరము వస్తూపోతూండేట్టే తమ జీవితంలో బాధాకరమైన కాలమానపరిస్థితులు అలజడి తెచ్చేయ్. వుద్యోగం పోయింది. తగిన విద్యార్హతలు లేవు. జీవనయాత్ర దుర్భరమయింది. దినదినగండంగా సాగిస్తున్నారు జీవితం............

పిల్లవాడ్ని నిద్రపుచ్చి జగతి ఈశ్వర్రావు దగ్గరగా వచ్చింది. తన కుడిచేత్తో భర్త ముఖమండలమంతా నిమిరింది. చిందరవందరగా వున్న క్రాపింగు సరుదుతూ ఎంతో అనునయపూర్వకంగా అంది.

'ఏంటండీ అలా ఆలోచిస్తారు?'

'ఏమీ ఆలోచించడంలేదు-'

'మీరాలోచిస్తున్నారు. రేపటి వుగాది గురించేకదూ?"

'కాదు.'

'గడచిన వుగాదుల గురించయుంటుంది' సందేహంగా అంది.

'ఆహ్!' దీర్ఘ విశ్వాసం వదిలి ఈశ్వర్రావు జగతిగుండెల చేరువుగా జరిగి పడుకున్నాడు.

జగతి దుఃఖం కట్టలు తెగి కన్నీరు కారింది. ఈశ్వర్రావు తన ఆలోచనలతో పరితపిస్తున్నాడు.

జగతికి గతమంతా జ్ఞాపకం రాగానే గుండె చెరువైంది.

ఒకనాడు ఈశ్వర్రావును నాన్న తీసుకువచ్చేరు యింటికి. అమ్మ తనకు జడవేసి మల్లెలు తురిమింది. సన్నగా కాటిక పెట్టింది. పరికిణీ జాకట్టువేసి వల్లెవాటు వేసుకుంది. అమ్మ తన ఒంటిపేటగొలుసు తన మెళ్ళో వేసింది. తళుకు కుంకంబొట్టు పెట్టుకుంది. అద్దంలో తన ముస్తాబు చూసుకొని ఏదో లోకంలోకి గంతులు వేసింది. మళ్లా అంతలోనే సిగ్గుతో కుంగిపోయింది.

నాన్నగారు అమ్మను పిల్చేరు. అమ్మ తనను తీసుకువెళ్లింది. పెండ్లి చూపులయిన మరో యిరవై రోజుల్లో యీశ్వర్రావుతో కాపరం చేయటానికి పట్నం వచ్చేసింది. ఆ వుగాది మొదటి వుగాదిపండగ ఎంత సంతోషంగా, కలివిడిగా జరిగింది? ఆ యేటి పండుగలన్నీ బాగానే జరిగేయ్. మరుసటేడు వుగాది రోజుల్లో పాప కలిగేడు. పాప చిరునవ్వుల్లో, తెలియనితీయని భావల కబుర్లలో ఎంతో వుత్సాహంగా, సుఖంగా గడిచింది సంసారం.

కానీ రేపటి వుగాది పాపకేనా బాగుంటుందా? సంతోష మిస్తుందా?...జగతి ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరయి యీశ్వర్రావుతో కలిసిపోయింది శరణ్యంగా.

తెలతెలవారుతూంది. కావులు అరుస్తున్నాయి. కోడికూత వినవస్తూంది. జగతి విన్నాది. అవన్నీ పాతవే. నిన్నటి జీవితరీతుల ఛాయలే అనుకుంది.

సూర్యుని వెలుగులు ప్రపంచంలోకి కమ్ముకువస్తున్నాయి. ప్రాగ్దిశనుంచి. మందమారుతం వీస్తోంది. జగతి అధ్యాత్మరామాయణ కీర్తనలు, గజేంద్రమోక్షం, పాటలు, కుచేలుని దీనచరిత్రగీతాలు జ్ఞప్తికి వస్తున్నాయి ఈశ్వర్రావుకు. కానీ అవన్నీ నిన్నటి జీవితాన్నే అనుకరిస్తున్నాయి. రెండు నెలలనుంచీ జరుగుతున్న దుఃఖభాజనమైన జీవితయాత్రను అనుసరించేదిగనే రూపిస్తున్నాయ్. అయినా యీ ప్రభాతం కొత్త జీవితాన్నందించకూడదూ? యీ వెలుగు నూత్న జీవితంలో సుఖప్రదమౌతుందేమో అనుకున్నారిద్దరూ. పాప మేల్కొన్నాడు. జగతి గుండెమీదకు తీసుకొని పాలు కుడిపింది. ఈశ్వర్రావు పాపను ముద్దాడేడు.

*　　*　　*　　*

## 2

పదిగంటలూ - పదకొండుగంటలూ కొట్టింది పొరిగింటి గడియారం. భర్త యింటికి వచ్చేజాడ లేదు. పిల్లవాడు ఆకలికి చుట్టుకుపోతున్నాడు. గతరాత్రికూడా సరైన తిండి లేదు - ఏడవటం సాగించేడు.

పన్నెండుగంటలు వినిపించేయి.

'పాపకయినా పండుగవుతుందా......'

జగతికి మనసంతా అల్లకల్లోలమయింది. పెనిమిటి ఎక్కడ తిరుగుతున్నారో? ఎవర్ని యాచిస్తున్నారో? ఏ విధానంతో యీ రోజు తిండి ఆర్జిస్తారో!!

ఈశ్వర్రావు ఉదయానే యింటినుంచి వెళ్లిపోయేడు జీవనోపాధిని అన్వేషించడానికి. అతనికున్న కొద్దిమంది స్నేహవర్గం అతన్ని చీదరించుకున్నస్థితికి వచ్చేరు. అయిదురోజులై గడ్డం చేసుకోలేదు. స్వయం చాకలత్వంలో నెల్లాళ్ళు యివుంటూన్న బట్టలు కళాకాంతి లేక మాసికూడా వున్నాయి. ఈశ్వర్రావు ఆకారంకితోడు మనసుకూడ మసిబారిపోయింది. అతడు ఏ క్షణంలో సర్వత్రా మసి అయే స్థితికి వస్తాడో అన్నట్టు రూపిస్తోంది.

అయినా ఈశ్వర్రావు బ్రతికివుండాలనే కోరతాడు. తన భార్య, బిడ్డ, లోకంలో ఎన్నో అనుభవించవలసివుందనే విషయం అతడెన్నడూ మర్చిపోడు. జీవితంలో ఏదోనాడు ఒక ఆకస్మిక సంఘటనతో తన

(26-వ పేజీ చూడండి)

# ఆశాజీవులు

(22-వ పేజీ తరువాయి)


జీవనం పసిడిపూలతో పరిమళిస్తుందని ఊహిస్తాడు.

తనూ స్వతంత్ర భారత పౌరునిగా, వ్యక్తిత్వం కలవానిగా ప్రపంచంలో గౌరవింపబడగలనని ఆశిస్తాడు.

ఆ ఆశాజీవి ధనవంతు లిళ్లల్లో కలకల్లాడే వుగాది తనింటికి కొంతైనా తెచ్చుకొని ఆనందించాలనుకున్నాడు. కానీ లక్ష్మీ కటాక్షం కల్గలేదు. ఉదయం అరుమండీ పన్నెండింటివరకూ తిరిగేడు - తనపక్షం ఎవరూ లేరు. చావ సిద్ధంగా వున్నవార్ని బ్రతికించాలని బహువిధాల బేజారయే యీ మనుష్యులు బ్రతికివుండి చచ్చిపోవలసే పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు కొద్దిగా చేయూత యివ్వండంటే పలకరే! అనుకున్నాడు -

ఊరంతా పర్యటించేసేడు. ఎక్కడైనా ఒక్క పరిచయ కంఠం వినిపించదా అని ఏదో ఒక పరిచయముఖం కనపడదా అని ఆశించేడు. ఈవల దక్షిణపు చివర 'ఫెర్రీ' నుంచి వుత్తరపు చివర దొంపెపర్తివరకు కాళ్లరిగినట్లు నల్వంకల దృష్టిసారిస్తూ ప్రయాణించేడు. కానీ అతని ఆశలన్నీ అలాగే వుండిపోయేయి. ముఖం పాలిపోయింది. శరీరం వాడిపోయింది. చైతన్యం కుంటుపడింది.

పారుగావిడ బిడ్డకు భోజనం పెడ్తానంటే జగతి సంకోచించింది. బిడియపడింది. ఆత్మగౌరవానికి భంగం కలుకుపోయింది. పొరుగామె మాటాడలేక యింట్లోకి పోయింది.



పాప ఆకలి అంతకంతకు ఎక్కువయింది. పాప ఏడుపు పొరుగు గృహిణి వింటూ సహించలేకపోయింది. పిక్షిరుమ్మంలోంచి తొంగి చూసింది. జగతి పెరటివసారాలోంచి భర్త జాడకై ప్రక్కరోడ్డంతా కలియచూస్తోంది. పాపను ఎత్తుకు వెళ్లింది. పరిచయమున్న పాప పొరుగమ్మ యింటి నుంచి అయిదు నిముషాల్లో తిరిగివచ్చేసి యింట్లో దూరేడు.

జగతి మాతృహృదయం పదేపదే తపన పడుతున్నది బిడ్డ ఆకలికోసం. 'పోనీ పొరుగావిడతోనే చెప్పి...'మన సొప్పలేదు - యింతలో పాప జగతి దగ్గరగావచ్చి కొంగు పట్టుకొని నిశ్శబ్దంగా నిల్చున్నాడు. పాప యింత అచనంగా నిలుచోడం సంభ్రమం కొల్పింది జగతికి. పాపను ఎత్తుకొని పాప నిండుగా వుండడం చూసి గ్రహించేసింది.

ఆమె ఒక్క వూపున యింట్లోకివచ్చి ప్రక్కమీద చేరబడి బోరున ఏడ్వసాగింది. జగతిఏడుపు పాప కేమీ అర్థంకాలేదు. జగతిపాపను కౌగలించుకోని క్రుంగిక్రుంగి ఏడ్చింది.

పాపకోసం బతుకుతుంది. తనను అమాయకంగా మనసారా ప్రేమించే తన ప్రియునికోసం జీవిస్తుంది.

తను పండుగనాడు సమస్త ధనిక సంతతులు, గృహిణులు అలంకరించుకొన్నట్లు, అనుభవించినట్లు కోరుకోలేదు; కనకాంబ్రాలు, మల్లెలు, సన్నజాజులు తలలో తురుముకొని కులుకుదామనుకోలేదు; అందమయిన కొత్తచీరలు కట్టి ఒయ్యారపు నడకలతో విహరిద్దామనుకోలేదు; పంచదార పాయసాలతో, జిలేబీ లాడూలతో, వివిధ భక్ష్యాలతో కుత్తుకబంటా తిని నిద్రపోదామనుకోలేదు.

తనపాపకు కావలసిన భోజనం, భర్తకు, తనకూ నిరాడంబరమనని భుక్తి-అంతే. పండుగనాడు తన యీ కనీసపు అవుసర కోరికలైనా కోరడం అనుచితం కాదు -

జగతి విచారించి విచారించి అలా ఆకలితో పాపను పక్కలో పడుండబెట్టుకొని నిద్రపోయింది.

సాయంకాల మయింది. మరి కొంతసేపట్లో చీకట్లూ ఆవరించేయ్. జగతికి తెలివి రాలేదు-ఈశ్వ్రరావుకూ యింటికిరాగల తెలివి కలిసిరాలేదు-

ఈశ్వ్రరావు మధ్యాహ్నం రెండుగంటల వేళప్పుడు మెలుకువ తెచ్చుకున్నాడు తనుటర్నరు సత్రములో వున్నట్టు-కడుపంతా కాళిగా వున్నట్టు. లేస్తే ముఖం జుమాలుమంది. మెల్లిగా చేరువలోవున్న కొళాయి కుద్దవవెళ్లి ముఖం కడుక్కొని కడుపునిండా నీళ్లుత్రాగేడు. సత్రపు గేటు దాటి మెయిన్ రోడ్డెక్కేడు - సైకిల్ రిక్షాలు, లాగుడు రిక్షాలు, వాహకులు, వాహనాలు అంతా తన కేదో ప్రబోధిస్తున్నట్టు భావించేడు—వెళ్లివెళ్లి ఏడెనిమిది రిక్షాలున్న ఒక యింటి ముంగిలిలో ఆగేడు. 'ఏయ్! ఏం కావాలి? సైకిల్ రిక్షానా? మామూలుదా? "యీ మాటల్తో తనకు చైతన్యం కల్గింది. ఎందుకో సంకోచించేడు. అయినా క్షణంలో చిన్నతనపురోజులు సైకిల్ ఫీట్లు, పోటీల అనుభవాలు తలలో మెదిలి "సైకిల్ రిక్షాయే" అన్నాడు. "అద్దె రోజుకు రెండున్నర తెలుసా?" అన్నాడు యజమాని.

ఈశ్వ్రరావు తన ఎడ్రసుచెప్పి, తగిన హామీయిచ్చి సంతకంచేసి రిక్షా పుచ్చుకున్నాడు. కొంచం తొక్కడం నలిగింతర్వాత రిక్షా సైకి లెక్కి రోడ్డుమీద పడ్డాడు.

తనలో తను నవ్వుకున్నాడు. (ఏడవ

---

పెంచాలి. ఈరకంకథలో వాస్తవికత లోపించరాదు. కథతాలూకు పాత్రలూ, సన్నివేశాలూ, సంభాషణలూ, మనస్తత్వాలూ వాస్తవికంగా ఉండాలి. వాస్తవ జీవితంలో ప్రచ్ఛన్నంగాఉండే సాంఘికాభ్యుదయశక్తులు సినిమాకళా వాస్తవికత ద్వారా ప్రత్యక్షం చేయబడాలి.

సినిమాకథలో ఈ ధర్మం లోపించకుండా ఉంటే ప్రేక్షకులు చిత్రాన్ని ఆరాధిస్తారు.

ఈ సందర్భంలో గమనించదగిన విషయమేమంటే, ప్రేక్షకుడు సినిమాకథలో కోరే అంశాలన్నీ కథాపరిణామానికి చెందినవే గాని మూలకథకు సంబంధించినవి కావు. సినిమాకథ జీవితానికి విలక్షణంగా ఉంటుందా, ప్రతిబింబంగా ఉంటుందా అన్న విషయంమటుకే "అండ" దశలో నిర్ధారణ అవుతుంది. ఎట్లాఉన్నా ప్రేక్షకుడికి ఒకటే. కాని ఇతర పరిణామాలు మటుకు ఈ రెండుపద్ధతులలో దేనికి తగినట్టు దాని కుండాలి.

ఇక్కడే సరిఅయిన సినిమాకథకుడి ప్రాముఖ్యం బయటపడేది. ప్రేక్షకులు జానపదచిత్రాలు కోరుతారా సాంఘిక చిత్రాలు కోరుతారా అన్న తత్వ విచారంలో పడ్డవాడు సినాప్సిస్ దశలోనే సినిమాకథయొక్క "గీత" తేలిపోతుందనే భ్రమలో కూడా పడతాడు. అటువంటి భ్రమే సినిమారంగంలో సరిఅయిన సినిమా కథకులు లేకుండాచేస్తున్నది. అనేక చిత్రాలు, మంచి నటులూ, ఇతర హంగులూ ఉండికూడా, దెబ్బతినడానికి సాయపడుతున్నది కూడా ఈ భ్రమే. ★

లేక). ఆకలి ఎన్ని తక్కువపనులైనా చేయిస్తుంది. బ్రతికి చెడ్డవాణ్ణయినా నిజంగా తెలివిగా యిప్పటికైనా యీ విధానంలోకి దిగేను. నేనేమీ పతన మవలేదు. ఈ సమయంలో యిలా జరగవలసిందే. అసహజమేమీ కాదు. కోటాన కోట్లతోటి ప్రజ ఈపాటి ఆదరువు, జీవనమార్గం లేక ఎన్ని తికమకలోపడి మలమలమాడుతున్నారు... అనుకున్నాడు.

రాత్రి పదవుతుంది. ఈశ్వర్రావు వెరుగును. కలతనిద్దరతో జగతి పాపను ప్రక్కలో పరుండబెట్టుకొని దిగులుగా కంటనీరుపెడ్తూ, తనకోసం ఎదురుచూస్తూ వుంటుందని.

తలుపు తట్టేడు. జగతి గబగబావచ్చి తలుపుతీసింది. ఆమె అమాంతం ఈశ్వర్రావును కౌగిలించుకుంది. "యీ పండుగనమీకు భోజనమయిన పెట్టనోచుకో లేదు. యింతవరకూ ఎక్కడున్నారు?" ఆత్రతగా ప్రశ్నించింది.

ఈశ్వర్రావు నెమ్మదిగా అన్నాడు. 'చెప్తారా మన ఆశలు ఫలించేదార్లు వెతుక్కుంటూ వుండిపోయేను. పాప పడుకున్నాడా' అంటూ పెరట్లోకి వెళ్లి కాళ్లూ, చేతులూ కడుక్కొని బట్టలన్నీ విప్పి లుంగా కట్టుకుని కూర్చున్నాడు. జగతి దగ్గరగా వచ్చింది. 'అదుగో ఆ నాబట్టలు అందుకో' జగతి అందించి ఈశ్వర్రావు కళ్లల్లోకి పరిశీలనగా చూస్తోంది.

"అయ్యో! ఎంత చిక్కిపోయేరు. చాలా బడలికగా వున్నట్టుంది. ఏమైనా తిన్నారా?" అని అడిగింది. యింతలో ఈశ్వర్రావు జేబులోంచి గుప్పెటితో చిల్లరతీసి లెక్కపెట్టసాగేడు. జగతి నేత్రాలు విప్పారేయి. మనసు వుప్పొంగింది. "ఎక్కడివి?"

'చెప్తా' పేంటుజేబులో అరటిపళ్లూ, బిస్కత్తులు తీసేడు. "ఇవిగో యివి మొదట తిందాం పంచదార రెండణాల పొట్లాలు తెచ్చేను. నీళ్లలో కలుపుకొని తాగుదాం. యీ పండుగనాటి విం దింతే-"

లభ్యమయినదాన్ని అనుభవించే సుద్దేశంతో జగతి మారుప్రశ్న వెయ్యలేదు. పాపను లేపుదామనుకున్నాడు ఈశ్వర్రావు. పాప తిని పడుకున్నాడని నవ్వి చెప్పింది. పొట్లాలు సముదాయింపుకు వచ్చిన తరువాత యీశ్వర్రావు చెప్పేడు.

'నాకో కొత్తనౌఖరి దొరికింది. రోజూ వారీ డబ్బు యిచ్చేస్తూవుంటారు. రూపాయికి తగ్గక మూడు రూపాయలవరకూ కిట్టుతూంటుంది పనిబట్టి.

'నిజంగా! వుద్యోగమయిందా అదృష్టం! మన ఆశలు అడియాశలు అవలేదు. మనం జీవిద్దాం. మీ ఉద్యోగం జాగ్రత్తగా కాపాడుకోండి. మన ఆశలన్నీ అదివుంటేనే ఉంటుంది.

'నీ కా భయం అక్కరలేదింక. రేపటినుంచీ పాపకూ, మనకూ తిండికి లోపం రాదు కాని నేను పూర పుదయాన వెళ్లి సాయంకాలం రావాలి. ఒకప్పుడు రాత్రులే పనిచెయ్యాలి. మరొకప్పుడు రాత్రీ పగలూ పనిచెయ్యాల్సి వుంటుంది.'

'ఆఁ. మీ రింతలా కష్టపడిపోతే ఆరోగ్యం చెడిపోదూ?' కష్టంగా అంది.

'ఏం చెడిపోదు. చెడినా పర్వాలేదు. బ్రతకటానికి డబ్బు కావాలి. డబ్బుకోసం పని చెయ్యాలి. పనికోసం యావచ్ఛక్తి ధారపొయ్యాలి. ఆశక్తి వున్నన్నాళ్లు మనం తిండీ గుడ్డా కలిగి బ్రతకగలం కదా. శక్తి అయిపోతుంది. అప్పుడెలాగా సంపాదించ నక్కర్లేదు' వ్యంగంగా తనలోని బాధను ప్రస్ఫుటించేట్లు అన్నాడు.

జగతి ఆ మాట లర్థంచేసుకోలేదు. 'ఏం చేస్తాం! ఏదోలా మొదట బ్రతకటానికి కావలసింది ఆర్జించండి' అంది గత్యంతరం లేక.

జగతి బొంత పరచింది. ఈశ్వర్రావు మానంగా పక్కమీద వాలి రేపటి నౌఖరీ గురించి ఆలోచిస్తున్నాడు. చాలా విచిత్ర జీవనం! బ్రతకడం లోకంలో ఎంత కష్టం! అనుకున్నాడు తనలో. అయినా అతని ఆశలు, ఆలోచనలు కొంచం స్థాయికి వచ్చేయ్.

జగతి మనసంతా తీయని కోరికలతో, వూహల్లో పడింది. జీవనోపాధి లభించింది. తన పాపకు కొత్త చొక్కాలు కుట్టించవచ్చు. తన పెనిమిటి, తను మంచిబట్టలు కట్టుకోవచ్చు. ముఖ్యంగా కడుపునిండా తిండి తినవచ్చు అంటూ వేడుక పడసాగింది. రేపటినుండీ జీవితంబాగుంటుందని మైమరిచే రిద్దరూ. ఒకరి కొకరు చేరువకు వచ్చి కౌగిలించుకున్నారు. జగతి ఈశ్వర్రావును ముద్దాడింది. ఈశ్వర్రావు జగతి గుండెల్లో ముఖముంచి ఆమె బాహువుల్లో యిమిడిపోయేడు.

ఈశ్వర్రావు అలాగే నిద్రపోయేడు. చాలా రాత్రయింతర్వాత పాప మంచినీళ్ళకు ఏడ్చేడు. జగతి లేచి నీళ్లిచ్చి నిద్రపుచ్చింది. తన గుండంతా చెమ్మగావుంది. చెయ్యితో తడిమిచూసింది. చీర తడిసివుంది. ఆమె చీర ఆ భాగంలో తడిసివుండటానికిగల కారణం క్షణంలో గ్రహించగలిగింది. కానీ యీ నాటిమహద్భాగ్య లాభోత్సవసందర్భాన తన ప్రియుడు యింతలా ఎందుకు కన్నీరు కార్చాడో వూహించనైనా లేకపోయింది.

ఉదయం పెందరాడే ప్రయాణమయేడు వీథిలోకి. జగతి చేతిలో రెండు రూపాయలుంచేడు. 'మీరు హోటల్లో కాఫీ తాగుతారుకదూ. అన్నట్టు మరిచేను ఏం వుద్యోగమన్నారు' గభాల్న ప్రశ్నించింది. ఈశ్వర్రావు కళ్లల్లో నీళ్లు తిరిగేయ్. ప్రక్కతిరిగి తన బాధను, కన్నీటిని ఆపుకొని 'వుద్యోగం ఏదైతే నేం?......ఒక కంపెనిలో......' అంటూ తిరిగిచూడక గుమ్మం దిగేడు.

'ఆఁహాఁ' అంటూ సంతృప్తిపడింది ఏదో భావించుకొని—

రేపైనా బాగుండవచ్చనే ఆశలతో కుటుంబస్థులు జీవిస్తారు. ఇవాళ భారత ప్రజాసామాన్యమంతా యిలాగే జీవించాలి. మరి వేరే గత్యంతరం లేదు. అంతే. జీవన మార్గం ఎట్లాంటిదైతే నేం ?? ★

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.

"ఏ సమస్యనైనా అనుకూలం గానూ, ప్రతికూలంగానూ చర్చించడానికి వీలుంది."

"అవును. ఏదైనా నీ కొకటే అయినప్పుడు."